# వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)*

వేసవి లో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా పది రోజుల ప్రత్యేక కార్యచరణ ద్వారా త్రాగునీటి సరఫరా లో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ప్రత్యేక డ్రైవ్ పై మండల స్థాయి సమావేశాలను నిర్వహించి, రోజు వారీ షెడ్యూల్ ను రూపొందించి మండల బృందాలను ఏర్పాటు

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 5 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5




# ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

**భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్**

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి )*

దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను, కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర్ఖత్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోనీ బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమైనాయి. ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు

మిగతా 2 లో...



# ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ పివో ఆకస్మిక తనిఖీ

*బూర్గంపాడు, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి ):*

బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో బి. రాహుల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలు ,తరగతి గదులు, అపరిశుభ్రంగా ఉండడం మరియు సైన్స్ ల్యాబ్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడంతో హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో సౌకర్యాలు గురించి అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలందరూ మనసులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుపై దృష్టి సారించి భయం లేకుండా పరీక్షలు రాయాలని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు పదవ తరగతి పిల్లలలో సబ్జెక్టులలో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ తప్పని సరిగా నిర్వహించి పిల్లలలో ఉన్న పరీక్షల

మిగతా 2 లో...



2 లో...

# రామాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి )*




భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలలో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు, సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే

మిగతా 2 లో...

## వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి..

(మొదటి పేజీ తరువాయి...)

చెయ్యాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడైతే త్రాగునీటి సరఫరా లో సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించి తద్వారా వేసవిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు . అన్ని మరమ్మత్తులు, సమస్యలను పరిష్కరించి రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ గ్రామాలలో త్రాగు నీటి సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ 18005994007 ద్వారా తెలియపరచడం ద్వారా పరిష్కరింపబడతాయని కలెక్టర్ తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ పివో ఆకస్మిక తనిఖీ



(మొదటి పేజీ తరువాయి...)

భయాన్ని పోగొట్టాలని అన్నారు. అలాగే స్లిప్ టెస్ట్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పిల్లలందరుకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని, పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలని, డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్ ప్రతిరోజు శుభ్రం చేయాలని, వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలని అన్నారు. పిల్లలు ఎవరికి ఎటువంటి సెలవులు ఇవ్వకూడదని, పరీక్షలు అయ్యేవరకు ఎవరు పాఠశాల విడిచి పోకుండా చూసే బాధ్యత సంబంధిత హెచ్ఎం చూసుకోవాలని అన్నారు. హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భీమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు సహకరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ ,సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు



*భద్రాచలం, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు, మంగళవారం వైభవంగా జరిగాయి. రథసప్తమి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, సేవాకాలం అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామి వారిని చిత్రకూట మండపానికి తీసుకువచ్చి స్వర్ణ సూర్యప్రభవాహనంపై వేంచేశారు . అనంతరం స్వర్ణ సూర్యప్రభ వాహనంపై ఉన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు, వేదపండితులు ఆదిత్య హృదయం శ్లోకాలను పారాయణం చేశారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. స్వర్ణ సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో విహరిస్తున్న శ్రీరామచంద్ర స్వామి వారికి భక్తులు దీపధూప నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం స్వర్ణ చంద్రప్రభ వాహనంపై తిరువీధుల్లో విహరించారు.

## త్రిష మరింత ఎత్తుకు ఎదగాలి

### –సీపీఐ ఆధ్వర్యంలో అభినందన సభ

*భద్రాచలం టౌన్ ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం ముద్దుబిడ్డ, ప్రపంచ అండర్ 19 మహిళా క్రికెట్ కప్ విజేత గొంగడి త్రిష మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి జాతీయ మహిళా ప్రధాన జట్టుకు భవిష్యత్లో ప్రాతినిధ్యం వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకాంక్షించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కంబంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో పుట్టి పెరిగి తండ్రి రాంరెడ్డి అడుగుజాడల్లో క్రికెట్ ఓనమాలు నేర్చుకుని జాతీయస్థాయికి త్రిష ఎదగడం భద్రాచలానికే కాకుండా తెలంగాణకే గర్వకారణంగా నిలిచిందన్నారు. భారత అండర్–19 జట్టులో శతకం బాది ఫైనల్ మ్యాచ్లో కీలక మూడు వికెట్లు తీసి జట్టు విజయానికి కృషిచేసి ప్రపంచకప్ నన్ను కైవసం చేసుకోవడం గొప్ప విషయమన్నారు. అనంతరం కేక్కు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎన్ నాయకుడు, మారెడ్డి శివాజీ, శోభన్, సాయి, మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, గంగాధర్, సాయిరాం, విజయ్ కుమార్, మహేష్, కృష్ణలు పాల్గొన్నారు.

## ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే




(మొదటి పేజీ తరువాయి...)

కట్టబెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత, భాషాధిపత్యాలను పునరుద్ధించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థి ,యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దేశంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతుల్లో సమానత్వాన్ని తీసుకురాకుండా దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడం మోడీ, అమిత్ షా ల తరం కాదని తెలిపారు. ప్రభుత్వాలకు ప్రజల అభివృద్ధి పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న అందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దోపిడి, పీడన, కుల, మత,అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు మతోన్మాద ఫాసిజం–విద్యారంగంపై దాని ప్రభావం అనే క్లాసు ను విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు. భారత జాతీయోద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర అనే క్లాసును పి.డి.ఎస్.యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధించారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి.హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృథ్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తికి గాయాలు

*ములకలపల్లి, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి*

విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్స్ వద్ద మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్తు ఘాతంతో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేముకుంట గ్రామానికి చెందిన కొండ్రు నరేష్ ప్రవేటు ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తూ, విద్యుత్తు శాఖ అధికారులకు సహాయకుడిగా వెళుతుంటాడు. గత రెండు రోజులుగా సీతారాంపురం పంచాయితీ లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుండగా, స్థానిక విద్యుత్తు శాఖ అధికారాలు మరమ్మత్తులు చేపట్టారు. ఈ పనికి వెళ్లిన నరేష్ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ పై నిలబడి మరమ్మత్తు చేస్తుండగా, ప్రమాద వశాత్తు విద్యుత్తు గతానికి గురయ్యాడు. విద్యుత్తు ఘాతంతో తీవ్రంగా గాయపడ్డ నరేష్ ను చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



## సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

### లిడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడ్డి

*ములకలపల్లి, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*

సైబర్ నేరాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని లిడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఆర్థికఅక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాల పై జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బ్యాంకు రుణాలు సక్రమంగా కట్టి సిబిల్ స్కోర్ ని జాగ్రత్తగా చూసు కోవాలని సూచించారు. పొదుపు సక్రమంగా చెల్లించాలని, పొదుపు చేసుకోవడం ద్వారా భీమా ప్లాన్స్ రెన్యూవల్ అవుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, పథకం ద్వారా సంవత్సరానికి 436 రూపాయలు చెల్లించి, 18 సం" నుంచి 50 సంవత్సరాల వారు భీమా పొందవచ్చని, పీఎం సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ 20 చెల్లించి 18 సం 'నుండి 70సంవత్సరాల వరకు కట్టి భీమా లబ్ది పొందాలని కోరారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని లింక్ లు క్లిక్ చెయ్యెద్దని ఓటిపి, పిన్ నెంబర్లు ఎవరితో పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రాసి ఆర్ బి ఐ కౌన్సిలర్ నవీన్ బాబు, ఎస్ హెచ్ జి సిసి రమాదేవి, విఓఏ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు - వేల గొంతుల భారీ ర్యాలీని విజయవంతం చేయండి

### ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు

*కొత్తగూడెం,ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి*





ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన ఈ లక్ష డప్పులు వేల గొంతులో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డబ్బుకుతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిలే విధంగా రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలు మూతలతో భయం పుట్టి వర్గీకరణకు ను తక్షణమే చేయాలని చేసే విధంగా అందరు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ. మొగిలి,అంతడుపుల రాజాశేఖర్,మొగిలిపాక మురళికృష్ణ ,తాండ్ర రాజకుమార్, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు కఠిన కారాగార శిక్ష

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 4 ( ప్రజాజ్యోతి ):*

గంజాయి కేసులో పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ (ఎఫ్.ఏ.సి. స్పెషల్ జడ్జి ఫర్ ఎన్. డి. పి. ఎస్.మొదటి అదనపు జిల్లా జడ్జి )పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి.ప్రవీణ్ కుమార్ 2019 నవంబర్ 11న టేకులపల్లి సెంటర్లో వాహన తనిఖీ చేస్తుండగా భూక్య రాము, బోడా సుమన్, బొంతు శంకరయ్య లు ప్రయాణిస్తున్న ఆటో ను టేకులపల్లి బోడు సెంటర్ లో ఆపి పరిశీలించగా అట్టి ఆటోలో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని వాటి బరువు 31 కేజీ 165 గ్రాములు వాటి విలువ 4 లక్షల 67,470/- రూపాయలు కలిగి ఉన్నదని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరము అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము పై ముగ్గురిపై నేరము రుజువు కాగా, మనిషి ఒక్కంటికి పది సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్క్యూషన్ స్పెషల్ ఆదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్, పి.వి.డి.లక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ (ఎస్. ఐ.)జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజాన ఆఫీసర్ ఎస్. కె.అబ్దుల్ ఘని, పిసి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పులి రమేష్ లు సహకరించారు.

# ప్రోత్సాహక బహుమతుల ప్రకటన

*ఇల్లందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*



సింగరేణి ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను యాజమాన్యం ప్రకటించిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో జియం మాట్లాడుతూ2024-25 ఆర్థిక సంవత్సరంలో 72.00 మిట్రిక్ టన్నుల నిర్ణయించబడిందని, జనవరి 2025 వరకు 57.59 మిట్రిక్ టన్నుల కాగా, లక్ష్యం 3.86 మిట్రిక్ టన్నుల లోటు ఉందన్నారు. మిగిలిన రెండు నెలలలో 18.27 మిట్రిక్ టన్నులు సాధించాల్సి ఉందని, నెలవారీ బొగ్గు రవాణా లక్ష్యంగా హాజరు శాతం పెంచుకుంటూ, లక్ష్యసాధన ఆధారంగా ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని సింగరేణి యాజమన్యం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి చేసే ఓసి గనులు, సిహెచ్పిలు, సిఎస్పిలలో పనిచేసే అన్ని ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు ఫిబ్రవరి 1 నుండి మార్చి 31 వరకు నెలవారీ బొగ్గు పంపిణి లక్ష్యాన్ని సాధించడం, ప్రతి ఉద్యోగి నెలలో కనీసం 22 మస్టర్లు హాజరు కలిగి ఉండాలని సూచించారు. అలా 22 మస్టర్లు కలిగి ఉన్న ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడునన్నారు. ఉద్యోగులందరూ యంత్రాల పని గంటలను సద్వినియోగం చేసుకోవాలని రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలni, అలాగే హాజరు శాతం పెంచాలని సింగరేణి పురోభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*ఇల్లెందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*

నేడు, రేపు పాల్వంచలో జరగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బయ్య అభిమన్యు కోరారు. మంగళవారం మహాసభల ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాటాల ఫలితంగానే కాస్మోటిక్, మిస్ చార్జీలు పెరిగాయని తెలిపారు. జిల్లా మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా మహాసభల్లో విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సత్యవతి రాథోడ్ కు అభినందనలు

### జిల్లా BRS నాయకులు గిరి బాబు

*జూలూరుపాడు, పిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)*



శాసనమండలిలో బీఆర్ఎస్ విప్గా నియమితులైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ గారికి మంగళవారం కలిసిహార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భీఆర్ఎస్ నాయకులు జూలూరుపాడు మండలం మాచినపేటకు చెందిన లాకావత్ గిరిబాబు. ఆయన మాట్లాడు తూ సత్యవతి రాథోడ్ గారిని విప్పుగా నియమించడం సంతోషదగ్గ విషయమని అన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మిక కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా ముదిగొండ లక్ష్మి, బత్తుల ఇందిరా





*జూలూరుపాడు పిబ్రవరి 5 (ప్రజా జ్యోతి )*

జూలూరుపాడు మండలంమధ్యాహ్నం భోజన కార్మికుల మండల మహాసభ జూలూరుపాడ్ మండల కేంద్రంలో మంగళవారంనిర్వహించారు ఈసభ లో గుండెపుడి గ్రామానికి చెందిన బత్తుల ఇందిరాను కార్యదర్శిగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా జూలూరుపాడు గ్రామానికి చెందిన ముదిగొండ లక్ష్మిని వీరీ తోపాటు 15 మంది కౌన్సిల్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల కోసం వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని తెలిపారు.

# డీసీఎంస్ ద్వారా 4.13 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్ళు

*పాల్వంచ, ఫిబ్రవరి04 (ప్రజా జ్యోతి ):*



ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంస్ )ద్వారా 2024 -2025 వానాకాలం వరి ధాన్యం 4.13 లక్షల క్వింటాళ్ళకి గాను 116.49 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారుఖమ్మంలోని డీసీఎంస్ కార్యాలయంలో మంగళవారం కొత్వాల ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించారు,ఖమ్మం జిల్లా లోని 29 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల క్వింటాళ్ళకు గాను 89.71 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు,భద్రాద్రి జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 94,960 క్వింటాళ్ళకు గాను 26.78 కోట్లు ధాన్యా న్ని కొనుగోలు చేశామన్నారు,ఈ సీజన్ లో మొత్తం సన్న, దొడ్డు రకాల వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నామన్నారు,భద్రాద్రి జిల్లాలో ఈ సీజన్ నుండే ధాన్యం కొనుగోళ్ళు చేశామని,రాబోయే సీజన్ లో కొనుగోలు కేంద్రాలను మ రింత విస్తరిస్తామని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు డీసీఎంస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్ పాల్గొన్నారు.

# టిపి ఎస్డిఎఫ్ జిల్లా డైరీ ఆవిష్కరణ

*ఇల్లెందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*



మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరీని మంగళవారం ఎంపీడీఓ కె. ధన్ సింగ్, ఎంపీఓ కె. చిరంజీవిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసి శంకర్, సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ అజహార్, పంచాయతి కార్యదర్శులు కృష్ణ చైతన్య, కిరణ్, శివ, మౌనిక, ఉమా, కిరణ్మయి, రాధిక, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సియండిని కలిసిన ఏఐటీయూసీ కేంద్ర బృందం

*ఇల్లెందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*



సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత సి అండ్ యండికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ స్పందిస్తూ త్వరలో జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించి త్వరగతిన పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కె. రాజ్ కుమార్ , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, కె. వీరభద్రయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య పాల్గొన్నారు.

## నంగళూయ్ నియోజకవర్గంలో ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నంగళూయ్ నియోజకవర్గంలో మంగళవారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో - అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంతో పాటు 10వేల వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నంగళూయ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరిని ఓటర్లు ఆదరించి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావేద్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**పాల్వంచ, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి ):**

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ మరియు భాగ్య విభాగం యొక్క ఆధ్వర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ క్యాన్సర్ పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు తర్వాత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి, సైన్స్ ఇంచార్జ్ డి రమేష్ విద్యార్థులకు క్యాన్సర్ యొక్క నివారణ సూచనలను ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ మరియు భాగ్య భాగ్య విభాగం యొక్క ఇన్చార్జ్ శ్రీదేవి విద్యార్థులకు క్యాన్సర్ గురించి పూర్తి అవగాహనను అందించారు అనంతరం విద్యార్థులకు వక్తృ త్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విమల ,దీపిక, హారిక రా జ్ కుమార్ పర్వీన్ బేగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకళ్యాణం



**భద్రాచలం, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# మొక్కజొన్న సాగుపై అవగాహ కల్పిస్తున్న లక్ష్మీనారాయణమ్మ

### తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలి



**టేకులపల్లి, ఫిబ్రవరి4, ప్రజాజ్యోతి :**

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను రైతులుసాగుచేయాలని కొత్తగూడెం కేవికే ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. మంగళవారం టేకులపల్లి మండలం తొమ్మిదోమైలు తండా గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి అన్నపూర్ణ ఆధ్వర్యంలో మునగ, ఆయిల్ పామ్, మిర్చి, మొక్కజొన్న పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేవికే ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, శాస్త్రవేత్తలు పా ల్గొని మాట్లాడుతూ రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే మంచి డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని మునగ తోట, ఆయి ల్ పామ్ల సాగు వలన కలిగేలాభాలు, మిర్చి, మొక్కజొన్న పంటల సాగులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయశాఖ ఏడీఏ లాల్ చంద్.ఏ.వోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ సమావేశం

**టేకులపల్లి, ఫిబ్రవరి 04,ప్రజాజ్యోతి :**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో ఆశా కార్యకర్తలతో ,వైద్య సిబ్బందితో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ కార్యక్రమానికి గ్రామాలలో సర్వే చేసి క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలున్న ప్రతీ వ్యక్తిని తీసుకువచ్చి పరీక్ష చేపించాలని అలాగే కుష్టు వ్యాధిపై సర్వే చేసి అనుమానితులను గుర్తించి నిర్ధారణ కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని క్షయ కుష్ఠు రెండు వ్యాధులు కూడా సూక్ష్మ బ్యాక్టీరియా క్రిమి ద్వారా గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తాయని ఈ రెండు వ్యాధులు కూడా పూర్తిగా తగ్గిపోతాయని వీటికి ప్రభుత్వమే ఉచిత నిర్ధారణ మరియు చికిత్సకు ఖరీదైన ఉచిత మందులు పంపిణీ చేస్తుంది కాబట్టి వ్యాధిగ్రస్తులని మొదట్లోనే గుర్తించి చికిత్స అందించితే త్వరితిగతన ఈ రెండు వ్యాధులను అంతం చేయొచ్చని దీనికి ప్రధానంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం ముఖ్యమని వైద్యాధికారి అన్నారు అలాగే ఈనెల 10వ తారీఖున ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ అనే టాబ్లెట్ ను మింగించే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు అలాగే వేసవికాలం లో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉదయం సాయం త్రం వేళల్లోనే పనులు చేసుకోమని తెలుపు వర్ణపు కాటన్ దుస్తులు ధరించి పనికి వెళ్ళమని ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా పల్చటి మజ్జిగ వెంట పెట్టుకొని వెళ్ళమని వేసవి కాలంలో ఆల్కహాల్ పొగాకు ఉత్పత్తులు కూల్ డ్రింక్స్ మరియు బహిరంగ ప్రదేశాలలో అమ్మే తీయని పానీయాలు తీసుకోవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ శిక్షణ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్సాఫీసర్ చంద్రకళ ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌశల్య సింగ్, పోరండ్ల శ్రీనివాస్ ,నాగబండి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెమడ నమూనాలు సేకరణ

**టేకులపల్లి,ఫిబ్రవరి04,ప్రజాజ్యోతి :**

గోలియా తండ పంచాయతీ,టేకులపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామస్తులకు క్షయ వ్యాధి పతనం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నిక్షయ్ షివిర్ పై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించి. అనుమానితుల నుండి వ్యాధి నిర్ధారణ కోసం తెమ్మడ నమూనాలను సేకరించారు.గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపించే ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు సంవత్సరానికి సగటున్న 15 మందికి ఈ వ్యాధిని అంటిస్తాడని కాబట్టి మనల్ని మనం కాపాడుకోవడం కోసం సమాజంలో మన చుట్టుపక్కల ఎవరికైనా క్షయ వ్యాధి లక్షణాలు ఉంటే వారిని చైతన్యపరిచి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవడానికి సహాయం చేసి ఈ వ్యాధిని అంతం చేయడానికి సహకరించాలని లేకపోతే ఆ వ్యాధిగ్రస్తుడు ద్వారా రేపటి రోజున మనం లేదా మన కుటుంబ సభ్యులు కచ్చితంగా ఈ వ్యాధి బారిన పడే అవకాశం 100% ఉంటుందని 15 రోజుల మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, చంకల్లో గజ్జల్లో మెడ పైన గడ్డలు, దగ్గినప్పుడు రక్తం పడడం, లాంటి ప్రధాన లక్షణాలు సమాజంలో ఎవరికైనా ఉంటే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా చేసే అత్యంత నాణ్యమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే అత్యంత ఖరీదైన మందులు ఉచితంగా ఇవ్వడంతోపాటు వ్యాధి పూర్తిగా తగ్గేవరకు నిపుణులైన వారితో సూచనలు సలహాలు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని ఇలాంటి సదుపాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో లభించవని కాబట్టి ఈ వ్యాధిపై సంపూర్ణ అవగాహన పెంచుకొని భారతదేశం నుండి ఈ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సులానగర్ వైద్య బృందం పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గోపి లాల్ ,డాక్టర్ మహమ్మద్ సుమయ, ఇల్లందు టీబి యూనిట్ అధికారి శంకర్ ,సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శరత్,ఏఎన్ఎంలు సులోచన, చంద్రకళ ,ఆశా కార్యకర్తలు మజహరి, లక్ష్మి నాగమణి,అరుణ ,పద్మ సక్కు,సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

**టేకులపల్లి, ఫిబ్రవరి04,ప్రజాజ్యోతి:**

వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందామని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య కిషోర్ సింగ్ ఉపాధ్యాయులకుపిలుపునిచ్చారు.మంగళవారం టేకులపల్లిలోజరిగినటిపిటిఎఫ్,టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఐక్య సమావేశంలోవారుమాట్లాడుతూ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గత ఆరు సంవత్సరాల కాలంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి నిరంతరం విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తమ గొంతునువినిపించారని,నిజాయితీగా,నిబద్ధతగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డారని తెలిపారు.విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని,ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల కోసం కృషి చేశారని, మోడల్ స్కూల్లలో ఉపాధ్యాయుల బదిలీలు,సర్వీస్ రూల్స్ కొరకు,010 హెడ్ లో వేతనాల అమలుకు కృషి చేశారని,కేజీబీవీ ఉపాధ్యాయులకు సంబంధించిన 12 నెలల వేతనాలు,ప్రసూతి సెలవుల మంజూరీ చేయించారని, కేజీబీవీ,ఐటీడీఏ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్,మినిమం బేసిక్ పే కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.2020 పిఆర్సిలో కాంట్రాక్టు ఉపాధ్యాయ,ఉద్యోగులకు 30% జీతాల పెరుగుదలకు కృషి చేశారని తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి .వరలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి డి.హరి, మండల కార్యదర్శి బి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# లక్షల డప్పులు వేల గొంతుకల కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

*ఆళ్ళపల్లి.ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండల కేద్రం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కండే రాంబాబు కార్య వర్గ సభ్యులు కండె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ ఆళ్లపల్లి సెంటర్లో గోడపత్రికలను ఆవిష్కరించి మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ లక్షల డప్పులు వేల గొంతుకల ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి పర్మిషన్ ఇవ్వకపోవడం ముందస్తు అసెంబ్లీని ఏర్పాటు చేయడం తెలంగాణలో చర్చినియాంశంగా మారింది తెలంగాణ లో కచ్చితంగా మాదిగల ఆత్మ గౌరవ సభను జరుపుకుంటామని తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ప్రవర్తించి మాదిగల ఆత్మగౌరవ సభకు మ ద్దతుగా ఉండి వర్గీకరణలో తమ వం తు బాధ్యతగా అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానం నెరవేర్చవలసిందిగా మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా కండె రాంబాబు డిమాండ్ చేస్తున్నాము . ఏడవ తారీఖు నా జరగబోయే లక్షల డప్పులు కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డలందరు డప్పువేసుకొని మన జాతి హక్కులను కాపాడుకోవడం కోసం హైదరాబాద్ నగరానికి బయలుదేరవలసిందిగా పిలుపునిస్తున్నాను అదేవిధంగా ఏజెన్సీ ఏరియాలలో దళితుల హక్కులను కాపాడుకునే విధంగా మరియు ఏజెన్సీ ప్రాంతాలలో దళితులను గిరిజనులుగా చేసి వారికి రావాల్సిన హక్కులను అందించే విధంగా తర్వాత కార్యాచరణ ఉండబోతుందని గ్రామస్తులకు మండల ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆళ్ళపల్లి మండల సీనియర్ నాయకులు కండే చిన్న ముత్యం చిన రామ్మూర్తి నారాయణ మోహన్ రావు ముసలయ్య లాలయ్య పెద్దచారి పుల్లయ్య కుంపటి రజిత కోట జయమ్మ మరియు యూత్ నాయకులు కండె జీవన్ మహేష్ కృష్ణ రమేష్ శ్రీను కీసరి కిరణ్ బొమ్మెర బాబురావు కుంపటి శ్రీను వంశీ అరవింద్ ఉదయ్ కుమార్ సందీప్ అల్లపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కీసరి శివ బొమ్మెర నరసింహారావు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

### బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్

*భద్రాచలం, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి ) :*

కెవైసి కులగణన నేపధ్యంలో బీఆర్ఎస్ నేతలు గొడవలు సృష్టిస్తారని ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయించడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. సోమవారం అర్ధరాత్రి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసుస్టేషన్ కు తరలించడం ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రజాప్రభుత్వమని ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి ఎలాంటి పిలుపు ఇవ్వకపోయినా నేతలను ఇలా నిర్బంధాలకు గురిచేయడం సిగ్గుచేటని, ప్రభుత్వానికి ఇది తగదని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, ఇది ప్రజాప్రభుత్వం కాదని... నిర్బంధాల ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలుచేయకుండా 420 విధానాలు పాటిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అగ్రహంతో ఉన్నారని త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెబుతారన్నారు. బీసీ కులగణన




సర్వేలో గత ప్రభుత్వం ఇచ్చిన సర్వే నివేదికను తక్కువ చేసి ఇవ్వడం పట్ల బిసీలు సైతం అగ్రహంగా ఉన్నారని గుర్తుచేశారు. ఇలా బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులకు గురిచేసేలా ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మురాల దానియేల్ ప్రదీప్ యూత్ కమిటీ సభ్యులు పుట్టి గోపిలు ఉన్నారు.

# 5 న దేశ వ్యాప్త నిరసనలను జయప్రదం చేయ్యండి

### కార్మిక కర్షకులకు ఇబ్బందులకు గురి చేస్తున్న మోడీ ప్రభుత్వం

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్

*ములకలపల్లి, ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి:*

కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలు అవలంబిస్తూ దేశంలో కార్మిక కర్షకులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం, ప్రజాపందా, పార్టీ ల సంయుక్త సమావేశం నిర్వహించారు. లెఫ్ట్ పార్టీ నాయకులు ఎండీ యూసుఫ్, పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవి,తో కలిసి ఆయన ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో కార్పరెట్ శక్తులను ప్రోత్సాహం కల్పిస్తూ రైతు లకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు ను మార్చుతూ మద్దతు ధర ఇవ్వకుండా రైతుల్ నడ్డి విరుస్తున్నారని అన్నారు. రైతులకు ఒక్క రూపాయి అప్పు మాపి చేయని మోడీ, కార్పరెట్ కంపనిలకు లక్షల కోట్లలలో మాపిలు చేస్తూ కార్పొరేట్ లకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులు చేసి బహుళజాతి కంపనిలకు కార్మికుల



శ్రమ ను దోచుపెడుతుంది అని ఆరోపించారు. తక్షణం మోడీ తెచ్చిన నల్ల కార్మికు రైతు చట్టాలు మార్పులు చెయ్యాలి కోరుతూ 5 న జరుగు నిరసన కార్యక్రమం లో లెఫ్ట్ అనుబంధం ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో లెఫ్ట్ నాయకులు కోరస రామకృష్ణ, గౌరీ నాగేశ్వరరావు, నిమ్మల మధు, మాలోత్ రవీందర్, హర్నాద్. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

*ములకలపల్లి, ఫిబ్రవరి 04, ప్రజాజ్యోతి:*

ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుకను మంగళవారం రెవిన్యూ అధికారులు సీజ్ చేసారు. ములకలపల్లి గిరిధార్ 2 బాదావత్ భద్రు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతారామపురం పంచాయితీ ఆనందపురం శివారులోని రిసార్ట్స్ వెనుక అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని సమాచారంతో తహశీల్దార్ జి పుల్లారావు ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళి ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక రాసులను గుర్తించి సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఆర్ ఐ భద్రు తెలిపారు.




# తెదేపా పోలీట్ బ్యూరోను కలిసిన ఇల్లందు నాయకులు



*ఇల్లెందు, ఫిబ్రవరి 4, ప్రజాజ్యోతి:*



తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, షాద్ నగర్ మాజీ ఏమ్మెల్యే బక్కని నర్సింహులు ను మంగళవారం హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమే ష్ బాబు, సీనియర్ నాయకులు కారు నర్సన్నలు కలిశారు. ఇల్లందులో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంత చేసినందుకు అభినందించారు. అలాగే పార్టీని సంస్థాగతంగా నిర్మా ణం చేయాలని తెలుగుదేశం పార్టీ నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానాలపై కార్యకర్తలు, నాయకులకు అవగాహన కల్పించి పార్టీని గ్రామ స్థాయి నుండి పార్టీ క్లస్టర్ వీధి విధానాలను పత్రాన్ని అందించాలన్నారు. నూతన విధానాలతో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. అదేవిదంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన పనిచేయాలని కోరారు. పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పంచాయతీ ఎన్నికల సమావేశం



*ఆళ్ళపల్లి. పిబ్రవరి4.ప్రజాజ్యోతి*

మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదేశాల మేరకు.ఆళ్ళపల్లి మండలం మర్కోడులో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథులుగా ఆళ్ళపల్లి మండల మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు. మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి. ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు పాయం నరసింహారావు. హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజల్లో రానున్న పంచాయితీ ఎన్నికల్లో.రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు వికలాంగుల పెన్షన్లు వితంతువుల పెన్షన్లు గ్యాస్ సబ్సిడీ పేరిట మోసం చేస్తున్నదని ప్రజల్లో రానున్న పంచాయతీ ఎన్నికల్లో 12 స్థానాలకు 12 పంచాయతీ స్థానాలను కైవసం చేసుకుని ప్రజల తరపున కొట్లాడే అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి ఖాయం కోపరేటివ్ చైర్మన్ గొగ్గేల రామయ్య మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు. ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు వేమూరి రాంబాబు.సీనియర్ నాయకులు యసారపు బాబు తాళ్లపల్లి సాయన్న వేమూరి సత్యనారాయణ. పూణెం నరసింహారావు.మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు. కొమరం నరసింహారావు.పాయం వెంకటనారాయణ. గొగ్గేల ప్రేమకల. సమ్మయ్య. నరేష్.బి సమ్మయ్య. రవి నరసింహారావు. రాంబాబు సతీష్.అంజయ్య.సందీప్ బాబు తదితరులు పాల్గొన్నారు.